# భగ్న హృదయం

రచన: "కృష్ణ"

'ఎవరూ ?'

'నేనే! శేఖర్! నీ ప్రణయ సుందరిని' అన్నట్లు చూసింది శేఖర్ వైపు, ఆమె.

'వచ్చావా! సుందరీ! పొద్దుటినుండి కన పడలేదేం? నీకోసం యీ నా కళ్లు, వేచి, వేచి, కాయలు కాసాయి సుందరీ! ఎందు కిలా అగ్ని పరీక్ష చేస్తున్నావు. నేను నీకేం అప కారం చేసాను. వలపుచూపులు చూపిస్తూ, బందిపోటు దొంగలా, నానిండు మనస్సు దోచుకున్నావు. మదిలో మాయని మమతలు రేపావు. తీయని ఊహాలలో హాయిని గొలిపే ఊయలలో చూపుచున్నావు. నీ చిలిపిచూపుల విసురులతో నా మనస్సంతా చికాను పరుస్తున్నావు. అలా గిలిగింతలు పెడుతూ, కని పిస్తూ కనిపిస్తూనే కనపడకుండా మాయ మౌతావు. సుందరీ! నన్నిలా బాధపెట్ట టంలో నీ ఉద్దేశ్యమేమిటి ? అందులోనే నీ కానందం ఉన్నదా ? చెలీ! నీ ధ్యేయంలోనే, నిద్రాహారాలుకూడా మరచిపోయానని నీకు చెప్పే జాబిలి ఎక్కడున్నది ?

నీవు స్త్రీ మూర్తివి స్త్రీ హృదయ మెంతో ఔదార్యమైన దంటారు. తమను వలచి, తలచి, పరితపించేవారి సారి బాధలసలే చూడలేకుంటుం దీ లోకం. అదే నిజమై, నీ విలా ఉదాసీనత వహించగలవా ? లేక నాపై కినుక వహించావా ? లేక నాలోని అందము నానాటికి వాడిపోతున్నదంటావా సుందరీ ! అందానికి హద్దులెక్కడ ? అందము గల వారందరికి హృదయాలుంటవనేనా నీ విశ్వాసం ? నిష్కళంకమైన ప్రేమకు ప్రధానము మనస్సుగాని, బాహ్య సౌందర్యముగాదు గదా? మేలిమి బంగారానికన్న నకిలీ బంగారానికి మెరుపు ఎక్కువైనం మాత్రాన మేలిమి విలువతగ్గిందా ? కంచు మ్రోగినట్లు కనకము మ్రోగలేదని కంచుకే విలువయిచ్చారా! ఉప్పు కప్పూర మొకమాదిరి వున్నంత మాత్రాన వాటి వాటి తేడా తెలుసుకోలేవా? మానవులు కోరదగిన వాటిలో ఉన్నత హృదయంకంటే మిన్నయైనది లేదుకదా! 'All that glitters is not gold" అని (మెరిసేదంతా బంగారము కాదని)అంతేకాదు "appearances are always deceiptful" అనే లోకోక్తి తెలియదా ? (పైకి కనుపించేవి వంచనాత్మకములని)

సుందరీ నిష్కళంకమైన ప్రేమ,అందచందాలను పాటించదు. కలిమిలేములను లెక్క చేయదు. నిర్మలమైన మనస్సును నిష్కళంకమైన ఆప్యాయతను మాత్రమే కోరుతుంది. అప్పుడే ఆ ప్రేమ నిస్వార్థమౌతుంది. అచంచలమైనది అవుతుంది. సుందరీ! నేను చేసిన నేరమల్లా నిన్ను ప్రేమించుటమేనా ? మరి అలాటప్పుడు నా వైపు ఆ వాడిచూపుల దాడి ఎందుకు ? దొంగలా నా మనస్సును దోచుకున్నావు. దొరలా కులుకుతూ అలా వలపు ఒలుక బొయ్యటమెందుకు ?

సుందరీ ! వింటున్నావు కదూ ! విను... ఈ ప్రపంచములోని మనుష్యులు అవకాశవాదులు కడుస్వార్థపరులు అని అనుకోవలసి వస్తున్నది. అటువంటప్పుడు నిజమైన ప్రేమకు స్థానమెక్కడ వున్నది ? అంతేలే! ఇంతవరకు ఏ ప్రేమికుని ప్రేమ సఫలమైనది ? దేవదాసు, సలీమ్, మజ్నూలాంటి ఎంతమంది అమాయక ప్రేమికులు, వాళ్ల వాళ్ల ప్రణయ దేవతలకొరకు వారి జీవితములను బలిచేయలేదు నా సంగతి అంతే కావచ్చు. సుందరీ ! నీ కోసంగా నా యీ నిండుజీవితము యిలా నాశనమవుతున్నదనే విచారం నీకు లేదా ? నీ హృదయం జాలి అంటూలేని పాషాణమా! ఛీ ! కాదు. అలా ఎప్పుడూ కాదు. నా సుందరి మనస్సు వెన్నలాంటిది. నాకోసం ఎట్టి త్యాగాన్నైనా చేస్తుంది...చేస్తావు కదూ .. తెలుసు నాకు నీ మనసు ... లేకపోతే నా కోసం నీ కళ్ళు అలా ఎందుకు వెతుకుతూ ఉంటవి? నన్నెందుకలా వెంటాడి తిరుగుతావు ?

అలాగైతే నీ మనోగతాభిప్రాయములు చెప్పవేం మరి? అందుకే యీ వ్యథ సుందరీ ప్రకృతి వింతలలో అనోకవింత. దీపం దగ్గరకు పోయే కీటకమునకు, ఆ దీపం తన శరీరాన్నంతా సమూలంగా కాల్చి వేస్తుందని తెలుసునంటావా ? తెలియదంటావా ? తెలుసు. కాని పూరుకోదు. ఆ దీపజ్యోతిని చూస్తూ మురిసిపోతూ ఆ మందానంద తరంగ డోలికలలో నూగుతూ, మురిసిపోతూ, అంకు తెలియని ఆనందంతో దానిచుట్టూ గెంతులువేస్తుంది నాట్యం చేస్తుంది. ఆ పొందీ పొందని ఆనందాను భూతితో, తన్మయత్వంతోంది జ్యోతికి దగ్గిరగా చేరుతుంది...అంతే...యింకేముంది.. పాపం ! నిలువునా ఆ నిండుప్రాణాన్ని బలి చేసుకొంటు. అదే...ఒక విధివిలాసం. అదే Irony of Fate అనేది.

గ్రహించావా సుందరీ ! అమాయక గాథ ప్రేమాభిమాన పరిణామము అంతే కాదు. ప్రపంచములో ఒకప్పుడు నిత్య, ధూపదీప నైవేద్యములందుకున్న దేవతా విగ్రహాలు నేడు పాడుపడి శిథిలావస్థలో లేవూ ? నేటివారు వాటి విలువలు తెలుసుకొన్నారా ? అంతే సుందరీ ! చెట్టున పూచిన పూలన్నీ, కాచిన కాయలన్నీ సక్రమ కైంకర్య మవగలవా ? అందులో ఆ అదృష్టమునకు నోచుకొన్నవి కొన్నే.

ఎందుకు శేఖర్ ! అలా బాధపడతావు ? నిన్ను నేను ప్రేమించననలేదే నీ కోసం నేను మాత్రం తాపత్రయ పడటములేదా ? నీలున్నప్పుడల్లా నా కళ్ళు నీకోసం వెతకటం నీవు చూడవ ? ఎందుకలా వృథా వ్యథ చెందుతావన్నట్లు ఎంతో దైన్యంగా చూసినట్లుంది. శేఖర్ వైపు.

'సత్యమా... సుందరీ ... నిజంగా నన్ను ప్రేమిస్తున్నావా? ... ఎంత అదృష్టశాలిని

నా ప్రేమ కుసుమాలు నిజంగా నేడు వికసించుచున్నవా ? నా ప్రేమలత నేడు లేచి గుబ్బు తొడుగుచున్నదా ? ఇప్పుడు నేను నిజంగా అదృష్టవంతుణ్ణి. మరైతే... ఎప్పుడూ కళ్ళతోనే మాట్లాడతావేమిటి ? నీ ముచ్చటైన నోటితో ఒక్కమాటైనా మాట్లాడవేం ?.... నేనే ఎందుకు పలుకరించలేదంటావా ?... సుందరీ ! ఒక్క క్షణం నీవే ఆలోచించు చొరవచేసుకొని ముందు నేనెలా పలుకరించగలను ? నీ జీవితము దగటిఆకు లాంటిది. ఆకు వెళ్ళి ముల్లుమీదపడ్డా ఆకుకే ప్రమాదము. ముల్లువెళ్ళి ఆకుమీదపడ్డా ఆకుకే ప్రమాదము. పురుషుడనై ముందుగా నేనే పలుకరిస్తే, అది నీకు ఇష్టము కాకపోతే అప్పుడు నా పరిస్థితి నీవే ఆలోచించు. సుందరీ! ... ఇప్పుడొక్కటే మూగ బాధ, వ్యధ. మేఘసందేశము పంపుదామంటే, మేఘాలతో మాట్లాడుట చేతగాదు పోనీ హంస రాయబారము పంపుదామంటే, నేడు వాటికీ కరువైంది. పోనీ... నా మాట అటుంచు. నీవు మాత్ర మేమాత్రం వ్యక్తంచేసావు ? నిజంగా నావల్ల నీకు జరిగే అపకారం ఏమీలేదు. కనుక నీకు భిడియము దేనికి ? సదా నీ సాన్నిధ్యాన్ని వాంఛించే నీ ప్రణయమూర్తి నీకు స్వాగతవచనాలు పాడతాడుగదా ! నీ కోసం ఉబలాటపడి, ఆరాటపడే నా హృదయ కవాటాలు ఎప్పుడు నీ కోసమే తెరుచుకొని వుంటాయి గదా !

సుందరీ ! నేనెంత కాల మిలా అజ్ఞాతముగా గడపాలి ! నా యీ ప్రణయజీవితము వ్యధచెందుతూ, కుమిలి, కృంగి, కృశించి, నశించి పోవలసిందేనా ? అందుకేనా ? నీ ఆ చిలిపి, వలపు చూపుల విసురులు, అంతవరకేనా, నీ కానందము. అదే నిజమైతే, నానిండు అమాయక జీవితాన్ని నీ కంకితము చేయటానికి సిద్ధమే. సుందరీ...నాకు మాత్రము అంతకన్నా ఆనందమేముంటుందీ!...

'ఏమిటోయ్ శేఖర్!.... ఎవతో ప్రణయమూర్తితో భాషిస్తున్నావే ? అదృష్టశాలి ?, కావచ్చునా ?... అంటూ లోన ప్రవేశించాడు, మూర్తి... 'అరే ! ఎవరూ లేరే... ఏరా బ్రదర్ పగటి కలలు కంటున్నావా ఏమిటే ? '

'లేదురా...మూర్తీ, అలా కాదు — కల్లా కాదు, నా సుందరి ... కాదు ... ప్రణయ సుందరి నేనే మాట్లాడుచున్నాను .... అరె ... ఉన్నట్టేఉండి యిట్టే మాయమైపోయింది'...

'అంతేరా ! బ్రదర్ ! అందుకే అన్నారు' క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అని అందుకే ఆడవారి నిలా నమ్మరాదురా బ్రదర్' ఈ Simple Universal truth నీకు తెలీదూ ? వాళ్ళ వాడిచూపుల బాణాల్తో నిండుహృదయాల్ను చీల్చివేస్తారు. నమ్మించి, వంచించి, నట్టనడి సముద్రంలోకి తోసేస్తారు వాళ్ళ జోలికి పోవద్దురా బ్రదర్. పోవద్దు.

'అరే ! బ్రదర్ ఎప్పుడు అలాఅనకు స్త్రీ హృదయాన్ని నీ వర్థం చేసుకోలేక అలా తేలికగా అనేసావు అలాంటి చులకన భావం కూడదు, జీవితంలో లాలించి, ఆడించి, పాడించి స్వర్గసీమలో విహారింపచేయ గల్గిదల్లా ఒక్క స్త్రీ మూర్తిమే. అందులో నా ప్రణయసుందరి అందె వేసినది.'

'అనూహించినట్లేవుంది, నీ మెట్ట వేదాంతము. అందుకే అన్నారు ప్రేమికుడు — పిచ్చివాడు ఒకటేనని. ఆవిడకోసమే అర్పించు, నీ మాన ప్రాణాలు రెండు. లే ! అలా పార్కుదాకా పోదాం.' అంటూ లేచాడు మూర్తి. అతన్నే అతన్నే అనుసరించాడు మౌనంగా, శేఖర్.

---

# మనవి

కోర్టు ప్రకటనలు పంపువారు ఈ క్రింది విషయములు గమనించ గోర్తాం.

అక్షరములు విడివిడిగా వ్రాయ గోర్తాం

1 వ తేదీ పత్రికలో ప్రచురణ కాగోరు ప్రకటన 25 వ తేదీలో గాను, 15 వ తేదీ పత్రికలో ప్రచురణ కాగోరు ప్రకటన 10 వ తేదీ లోగాను పంపగోర్తాం

# ప్రకటన

బందరు డి॥ మునసబు కోర్టులో

O. S. 99/64 I. A. 767/65

Between

శ్రీ మధు వుమామహేశ్వర వేణుగోపాల వెంకటాచలస్వామి కంకటావ E. O. Ch. G. కృష్ణమూర్తి - పిటీషనరు

and

(1) సుంకర వీరరాఘవయ్య (2) యీ నాంచారయ్య - రెస్పాండెంట్లు

యీ నెంబరులో రెస్పాండెంట్లుకు Final డిక్రి పిటీషనుపైన నోటీసులు నిమిత్తం 20-9-65 కి వాయిదా వేసినారు. ఆక్షేపణలు వున్న వారు తెలియపర్చుకొనవలెను.

K V పూర్ణచంద్రరావు
పిటీషనరు తరఫు అడ్వొకేటు

---

# ప్రకటన

బందరు డి॥ మునసబు కోర్టులో

O. S. 131/64 I. A 774/65

శ్రీ మధు వుమామహేశ్వర వేణుగోపాల వెంకటాచలస్వామి కంకటావ E. O. Ch. G. క్రిష్ణమూర్తి - పిటీషనరు

and

(1) పసుపులేటి సుబ్బారావు (2) జక్కా పూర్ణచంద్రరావు (3) నిమ్మకూరు బసవయ్య - రెస్పాండెంట్లు

పై నెంబరులో రెస్పాండెంట్లుకు నోటీసులు నిమిత్తం ది 20-9-65 కి వాయిదా Final డిక్రి పిటిషన్ మీద వేశియున్నారు. ఆక్షేపణలు వున్నవారు తెలియపర్చుకొనవలెను.

K. V. పూర్ణచంద్రరావు
పిటీషనరు తరఫు అడ్వొకేటు

---